## క్లుప్తంగా

### 'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం'

**నేరడిగొండ:** కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు ఆడే గజేందర్ అన్నారు. గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని తేజాపూర్‌లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్ గురించి వివరించారు. కార్యక్రమంలో తేజాపూర్ సర్పంచ్, బ్లాక్ అధ్యక్షుడు అల్లూరి ప్రఫుల్ చందర్‌రెడ్డి, మోహన్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, ఏనుగు రమేశ్‌రెడ్డి, ఏనుగు చిన్న రాజేశ్వర్‌రెడ్డి, సామ రామరెడ్డి, ఏలేటి రమణారెడ్డి, షేక్ మౌలానా పాల్గొన్నారు.

### షెడ్డు నిర్మాణానికి భూమిపూజ

**తలమడుగు:** మండలంలోని దేవపూర్ గ్రామంలో శబరిమాత ఆశ్రమం వద్ద షెడ్డు నిర్మాణానికి ఆదివారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. అనంతరం నాయిని లింగమ్మకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 40,500 చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, సర్పంచ్ ఫాతిమ అబ్దులా, వెంకటేశ్, గోక జీవన్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేశ్, మగ్గిడి ప్రకాశ్, లక్ష్మణ్, దూస సంతోశ్ పాల్గొన్నారు.

**వాటర్‌ప్లాంట్ నిర్మాణానికి..**

**బేల:** మండలంలోని టాక్లీ గ్రామంలో ఆదివారం పాయల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.2.90 లక్షల వ్యయంతో వాటర్‌ప్లాంట్ నిర్మాణానికి ఫౌండేషన్ చైర్మన్ పాయల్ శరత్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దత్తా నిక్కమ్, ప్రధాన కార్యదర్శి ఠాక్రే సందీప్, కోడే ప్రదీప్ పాల్గొన్నారు.

### అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం

**నేరడిగొండ:** బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించిందని జెడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని కుంటాల జలపాతం వెళ్లే రహదారిపై సవర్గం గ్రామ సమీపంలో నిర్మించిన హైలెవల్ వంతెనపై వాహన రాకపోకలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుమూల గ్రామాల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వంతెన నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శేఖర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

### కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**ఆదిలాబాద్‌టౌన్:** కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ తరంగిణిలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ అనుబంధ కార్మిక సంఘంగా ఉండి కార్మికులకు రావాలిన్సన హక్కులు, పీఆర్సీ, ఇతర వాటిని సాధించుకుంటున్నామన్నారు. రెండో పీఆర్సీలో 2022 ఏప్రిల్ నుంచి 7 శాతం ఫిట్‌మెంట్‌తో 13 నెలల పాటు చెల్లిస్తారని పేర్కొన్నారు. అదే విధంగా మెడికల్‌కు సంబంధించి గతంలో రూ.5లక్షలు ఉంటే, ప్రస్తుతం రూ.12 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు దేవిదాస్, విష్ణు, మల్లేశ్, సంతోశ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

### రామారావు మహరాజ్ ఆశయాలను కొనసాగిస్తాం

**ఇంద్రవెల్లి:** మహారాష్ట్రలోని బంజారా కుల గురువు, ఆరాధ్య దైవం రామారావు మహరాజ్ ఆశయాలను కొనసాగిస్తామని బీఆర్‌ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ నాయకుడు భుక్యా జాన్సన్‌నాయక్ అన్నారు. ఆదివారం ఇంద్రవెల్లి బీఆర్‌ఎస్ నాయకులు, పెద్దలతో కలిసి మహారాష్ట్రలోని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో హోమ్లనాయక్, రాథోడ్ పర్సురాం నాయక్, హచ్చు నాయక్, గోవర్ధన్ నాయక్ పాల్గొన్నారు.

### గురుపూర్ణిమ వేడుకలకు తరలిన భక్తులు

**ఉట్నూర్‌రూరల్:** మహారాష్ట్రలోని యావత్‌మాల్ మాతంగ్ రుషి ఆశ్రమం కాసోలా పుసద్‌లో నిర్వహించే గురుపూర్ణిమ వేడుకలకు మండలంలోని శ్యాంపూర్ గ్రామానికి చెందిన భక్తులు ఆదివారం తరలివెళ్లారు. బస్సుయాత్రను వైస్ ఎంపీపీ దావులే బాలాజీ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లిక, మాజీ సర్పంచ్ జగదీశ్ జాదవ్, గంగన్న పాల్గొన్నారు.

### ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

**బోథ్:** మండలంలోని ధన్నూర్ గ్రామంలో దుర్గామాత ఆలయ నిర్మాణ పనులను బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి సాకటి దశరథ్ ఆదివారం ప్రారంభించారు. 22 ఏళ్ల క్రితం గుడి నిర్మాణానికి 15 మంది సభ్యులతో ప్రారంభమై నేడు 100 మంది సభ్యులు చేరి గుడి నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

## ఘనంగా అకాడి పండుగ



**నార్నూర్:** ఆషాఢ మాసంలో ఆదివాసీ గిరిజన గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆదివారం మండలంలోని ఖైర్దత్వ, గాదిగూడ మండలాలోని పున్నగూడ గ్రామానికి చెందిన గ్రామపటేల్ దేవారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులందరూ కలిసి సామూహిక భోజనాలు చేశారు. ఆయా గ్రామ పటేళ్ల మాట్లాడుతూ.. ప్రతీ ఏడాది అకాడి పూజతోపాటు గ్రామదేవతలకు పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు పెందుర్ రమేశ్, తుకారం, కిస్టు, పెందుర్ సంతోశ్, జాలింషావ్, నారంజీ పటేల్, నాగోరావ్ పాల్గొన్నారు.

## గోరింట పండింది..



**ఆదిలాబాద్:** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కన్యకా పరమేశ్వరీ ఆలయంలో ఆదివారం గోరింట పండుగ నిర్వహించారు. చేతులకు గోరింటాకు పెట్టుకొని సరదాగా గడిపారు. గోరింటాకు విశిష్టతను తెలియజేసేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. యువతులు, మహిళలు అధిక సంఖ్యలోతరలివచ్చారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు విజయశ్రీ, సునయనా, కీర్తి, జయ, జ్యోతి, స్వరూప పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని పూజలు



**తలమడుగు:** మండలంలోని కజ్జర్ల గ్రామంలో వర్షాలు కురవాలని ఆడెలి పోచమ్మ ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. నాటిన విత్తనాలు ఎండిపోయే పరిస్థితి నెలకొనడంతో ఆదివారం మహిళలు డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి వచ్చి పూజలు చేశారు. పంటలు సమృద్ధిగా పండాలని, పిల్లపాపలతో సంతోషంగా ఉండాలని మొక్కులు సమర్పించారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు శంకర్

**ఆదిలాబాద్:** రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రిక్షాకాలనీ, శాంతినగర్ కాలనీల్లో ఆదివారం పర్యటించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించారు. బీఆర్‌ఎస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. ఆదిలాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే జోగు రామన్న విఫలమయ్యారని మండిపడ్డారు. ఇల్లు లేని నిరుపేదలకు అండగా నిలవాలని కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకాన్ని ప్రవేశపెడితే ఇప్పటివరకు దానికి సంబంధించిన దరఖాస్తులను కేంద్రానికి నివేదించలేదని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ఆదిలాబాద్‌లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లాలామున్న, విజయ్, రఘుపతి, చిలుకూరి జ్యోతి రెడ్డి, మహేందర్, రాజు, గోపి, శివ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

**యువత బీజేపీ వైపు చూస్తున్నారు**

**ఇచ్చోడ:** యువత బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని బీజేపీ జిల్లా కార్యదర్శి కొల్లూరి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం దాబా(కె), మాదపూర్, హీరపూర్ గ్రామాల్లో ఇంటింటా బీజేపీ కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బీజేపీలో చేరేందుకు యువత ముందుకు వస్తున్నారని తెలిపారు. బీజేపీతోనే దేశం అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మడి భీంరెడ్డి, మాధవ్ అమ్టె, కేంద్రే నారాయణ, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు జాదవ్ రాములు పాల్గొన్నారు.



కరపత్రాలు అందజేస్తున్న పాయల్ శంకర్

**బోథ్‌లో బీజేపీదే విజయం**

**బోథ్:** రానున్న ఎన్నికల్లో బోథ్ నియోజకవర్గంలో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని అల్పకాలిక విస్తారక్ వంగవీటి శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధికారి ప్రతినిధి సాకటి దశరథ్ అన్నారు. ఆదివారం మండలంలోని ధన్నూర్, అందూర్, బిర్లాగొంది, మందబొగడ గ్రామాల్లో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుభాష్ సూర్య, ప్రధాన కార్యదర్శి తుకారం, చాబంతుల కృష్ణ, జక్కుల వెంకటేశ్, బత్తుల ప్రవీణ్, శంకర్, నారాయణ, గంగయ్య, రవితేజ, రాజన్న, సాయిరెడ్డి, రాజేందర్, అరవింద్ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

● ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్

**ఇంద్రవెల్లి:** సీఎం కేసీఆర్ గ్రామాలకు అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. పల్లెపల్లెకూ రేఖక్క కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని అంజీ, ఏమాయికుంట, హర్కపూర్‌తండా, పిట్టబొంగరం గ్రామాలను సందర్శించి గ్రామ పంచాయతీ భవనల నిర్మాణానికి భూమిపూజ చేశారు. గతంలో ఎప్పుడు లేని విధంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామాలు, తండాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించిందన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యమిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పోటే శోభాబాయి, జెడ్పీటీసీ ఆర్క పుష్పలత, పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె, మహ్మద్ అంజద్, వెట్టి గంగాజాకు, కుసుంబాయి, జాదవ్ శ్రీరాంనాయక్, వసంత్‌రావ్ గిత్తే ఆశబాయి, కుమ్ర జంగుబాయి పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

# గోడం రామారావు సేవలు చిరస్మరణీయం

**ఇచ్చోడ:** ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి ప్రదాతగా గోడం రామారావు చేసిన సేవలు చిరస్మరణీయమని జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఆదివారం విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడారు. రామారావు మంత్రిగా జిల్లాలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఆయన అడుగుజాడల్లో మాజీ ఎంపీ గోడం నగేశ్ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, తాంసి జెడ్పీటీసీ తాటిపెల్లి రాజు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యురాలు నీలబాయి, సోన్‌కాంబ్లే కృష్ణకుమార్, మహిమూద్, నానం రమణ, లోక శిరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

**బోథ్:** మండలంలోని పార్డి(బి) రాయిసెంటర్ పరిధిలోని ఆదివాసీ నాయకులు ఆదివారం మాజీ మంత్రి రామారావు జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చూపిన బాటలో నడవాలని ఐటీడీఏ డైరెక్టర్ మెస్రం భూమన్న అన్నారు. కార్యక్రమంలో సార్‌మెడి తొడసం లక్ష్మణ్, లాలూరామ్, ఆత్రం గంగాధర్, రాయిసిడం ఇస్రు, మడావి భీంరావ్, తులసిబండు, సర్పంచ్ మారుతి, కోవ కిషన్, శంభు, నైతం దేవరావ్, మారుతిలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్

**ఆదర్శంగా తీసుకోవాలి**

మాజీ మంత్రి రామారావును ఆదర్శంగా తీసుకోవాలని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఇచ్చోడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలో పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బోథ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా మొహర్రం

**ఆదిలాబాద్‌రూరల్:** కులమతాలకు అతీతంగా మొహర్రం పండుగను నిర్వహించడం జరుగుతుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్‌రూరల్ మండలంలోని చాందా(టి) గ్రామంలో సవారి బంగ్లా నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సవారి బంగ్లా నిర్మాణానికి తనవంతుగా పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. గ్రామస్తులు ఐక్యంగా ఉంటూ గ్రామాలను అభివృద్ధి వైపు తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం సవారిబంగ్లా వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, ఎంపీపీ గంద్రత్ రమేశ్, దేవస్థానం నిర్వాహకులు శ్రీనివాస్, రాజేశ్, శివకుమార్, ఖుర్షీద్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిక్కాల దత్తు, రమేశ్, దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

**ఆదిలాబాద్:** మొహర్రం ఐక్యమత్యాన్ని చాటిచెబుతుందని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని బొక్కలగూడలోని బడే సాహజరత్, బడే నాల్సాబ్ బంగ్లాలో ఆదివారం నిర్వహించిన బంగ్లా 25వ వార్షికోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేశారు. ప్రస్తుతం ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఆరు కోట్ల రూపాయలతో సవారీబంగ్లాల షెడ్ల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, సాజిదోద్దీన్, స్వరూప రాణి పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

### ఖమ్మం సభకు తరలిన నాయకులు

**బోథ్:** ఖమ్మంలో ఆదివారం జరిగిన కాంగ్రెస్ జనగర్జన సభకు బోథ్ మండలం నుంచి నాయకులు తరలివెళ్లారు. భట్టి విక్రమార్కను నరేశ్ జాదవ్, తదితర నాయకులు కలిశారు. తరలివెళ్లిన వారిలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బూర్గుల మల్లేశ్, నాయకులు ఉన్నారు.

### రేపు పోడు పట్టాల పంపిణీ

**ఉట్నూర్‌రూరల్:** ఉట్నూర్ కేబీ ప్రాంగణంలో మంగళవారం పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఉటుందని ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో వరుణ్ రెడ్డి తెలిపారు. ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ మండలాల రైతులకు పోడు భూములకు హక్కు పట్టాలు పంపిణీ చేస్తామన్నారు.

### ఏఐఎస్‌ఎఫ్ నుంచి తొలగింపు

**కైలాస్‌నగర్:** సంఘం క్రమశిక్షణ నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న మడావి గణేశ్‌ను ఏఐఎస్‌ఎఫ్ సహాయ కార్యదర్శి పదవి నుంచి తొలగిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుమేర్ పాషా, గేడం కేశవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని విద్యార్థి సంఘాలు గమనించాలని కోరారు.

### 'ముదిరాజ్' మండల కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన సభ్యులు

**బోథ్:** బోథ్ మండల ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం స్థానిక షాదీఖానాలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జుంగాల భోజన్న, ఉపాధ్యక్షుడిగా నీలి రాజు, కృష్ణ, మామిడి పోతలింగు, ప్రధాన కార్యదర్శిగా సాయన్న, నాయిడి శ్రీనివాస్, సాయి, కోశాధికారిగా మహిపాల్, యూత్ అధ్యక్షుడిగా రాజు, సోషల్ మీడియా కన్వీనర్‌గా తుమ్మ శ్రీధర్, రెండ్ల నరేశ్, తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భోజ్జ నారాయణ, జిల్లా అధ్యక్షుడు శివయ్య, నారాయణ, గంగయ్య, లింగన్న, తిరుపతి, శైలజ పాల్గొన్నారు.

# మండల ఏర్పాటుపై సంబురాలు

**బోథ్:** సొనాల మండలాన్ని ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేయడంపై సొనాల వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆదివారం గ్రామంలోని రైతు వేదికలో గ్రామస్తులు సంబురాలు జరుపుకున్నారు. ఎంపీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం సొనాల గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేశారని తెలిపారు. జీవో కాపీని సొనాల మండల సాధన సమితికి అందజేశారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న, మాజీ ఎంపీ నగేశ్, ఎంపీపీ శ్రీనివాస్‌కు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సొనాల సర్పంచ్ సదానందం, మాజీ వీడీసీ అధ్యక్షుడు మురళీధర్, వీడీసీ ఉపాధ్యక్షుడు భీంరావ్ పాటిల్, లంక లలిత, రాజేశ్వర్, గాజుల పోతన్న, తుల హరీష్, సుగుణాకర్ పాల్గొన్నారు.



జీవో కాపీని గ్రామస్తులకు అందజేస్తున్న ఎంపీపీ

# ఉపాధ్యాయ పదోన్నతులు చేపట్టాలి

**ఆదిలాబాద్‌టౌన్:** ఉపాధ్యాయ బదిలీ, పదోన్నతులు చేపట్టాలని డీటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, వృకోధర్‌లు కోరారు. ఆదివారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డైట్ కళాశాలలో డీటీఎఫ్ మధ్యాంతర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2023 జూలై 1 నుంచి రావాల్సిన నూతన పీఆర్సీ నియమించాలని, ఐఆర్ ప్రకటించాలని డిమాండ్‌చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, విద్యారంగంలో ప్రైవేటీకరణను రద్దు చేసి కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు సుధాకర్, గౌసొద్దీన్, ప్రేమ్‌సింగ్, నాగేందర్, అరవింద్, శుద్దోధన్, కిషోర్, సాయికాంత్, కృష్ణ పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

## 'సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం'

**నేరడిగొండ:** కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కిరణ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం పంచాయతీ కార్మికులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికుల వెంటనే సమస్యలు పరిష్కరించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం అందించాలని, లేదంటే 6 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఆశన్న, మండల అధ్యక్షుడు రాచకొండ పోశెట్టి, ఉపాధ్యక్షుడు భోజన్న, రాజేశ్వర్, గజ్జల అశోక్, హరిప్రకాష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి కిరణ్

# తగ్గనున్న దూరభారం

● దుబ్బగూడ(ఎస్) వద్ద కొనసాగుతున్న వంతెన పనులు
● మెరుగుపడనున్న రవాణా సౌకర్యం

**బేల:** మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలోని దుబ్బగూడ(ఎస్) శివారులోని వాగుపై వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ వంతెన పూర్తయితే గ్రామాలకు రవాణా సౌకర్యం సుగుమం కానుంది. మండలంలోని ఏడు గ్రామాలకు సాత్నాల ప్రాజెక్టు (జైనథ్) పక్క నుంచి చుట్టూ తిరిగి వచ్చే తిప్పలు తప్పనున్నాయి. అలాగే మండల కేంద్రమైన బేలకు నేరుగా రాకపోకలు సాగించవచ్చు. ఆదిలాబాద్, ఇంద్రవెల్లి మండలాలకు చెందిన అనుబంధ గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడనుంది.

**రూ.3 కోట్లతో నిర్మాణ పనులు..**

ఆదిలాబాద్, సైద్‌పూర్, లోకారి డబుల్ బీటీ రోడ్డు మార్గంలో(అనుసంధానంగా పక్కనే ఉన్న) మండలంలోని దుబ్బగూడ(ఎస్) శివారులోని పెద్ద వాగుపై వంతెన నిర్మాణం కోసం నాలుగున్నర ఏళ్ల క్రితం ఐటీడీఏ పరిధిలో ప్రత్యేక అభివృద్ధి నిధులు రూ.3 కోట్లు మంజూరయ్యాయి. సాంకేతిక కారణాలతో వంతెన పనులు ప్రారంభం కాలేదు. చాలా ఆలస్యంగా ఆరు నెలల క్రితం టెండర్ ప్రక్రియ పూర్తయింది. మేలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న వంతెన పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ క్రమంలోనే అప్పటి నుంచి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు ఏడు పిల్లర్ల గోడలు పూర్తయ్యాయి. మరో మూడు పిల్లర్లు, స్లాబ్ నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉంది.



కొనసాగుతున్న వంతెన నిర్మాణ పనులు

**ఏడు గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగు..**

వంతెన లేకపోవడంతో ఏళ్ల నుంచి మండలంలోని ఏడు గ్రామాల ప్రజలకు బేలకు నేరుగా రాకపోకలు చేసే అవకాశం లేదు. దీంతో ఏళ్ల నుంచి దుబ్బగూడ (ఎస్), పాత టెంబ్రిగూడ, కొత్త టెంబ్రిగూడ, ఖార, వంజరిగూడ, షాజీతండా, గర్కగూడ గ్రామాల ప్రజలకు దూరభారం అవుతోంది. చుట్టూ తిరిగి సైద్‌పూర్‌కు చేరుకుని, అక్కడి నుంచి బేలకు రాకపోకలు చేస్తున్నారు. దూరం, ఆర్థిక భారంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. వంతెన పూర్తయితే కేవలం 1.5నుంచి ఆరు కిలోమీటర్ల దూరంలోని సైద్‌పూర్‌కు చేరుకుని, అక్కడి నుంచి బేలకు రాకపోకలు సాగించవచ్చు. దీంతో దూరభారం తగ్గనుంది.

### స్నేహితుడికి అండగా నిలిచిన మిత్రులు

**తాంసి:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997–98లో పదో తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు వికలాంగుడిగా ఉన్న తోటి మిత్రుడు రాగం అశోక్‌కు అండగా నిలిచారు. ఎలాంటి పనులు చేసుకునే అవకాశం లేకపోవడంతో మిత్రులు అంతా కలిసి కిరాణాషాపు ఏర్పాటు చేయించాలని తలుచుకున్నారు. రూ.25 వేల నగదు, నిత్యావసర సరుకులను ఆదివారం ఆదిలాబాద్‌లోని రాంపూర్ గ్రామంలోని అశోక్ ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులకు అందజేశారు. స్నేహితులు రజనీకాంత్ రెడ్డి, సుధీర్, వెంకట్ రెడ్డి, గంగాధర్, లక్ష్మణ్, నరేందర్ పాల్గొన్నారు.



సరుకులు అందజేస్తున్న స్నేహితులు

### పార్టీ బలోపేతానికి కృషి

**ఆదిలాబాద్‌టౌన్:** పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు నజీర్ అహ్మద్ అన్నారు. బొక్కల్‌గూడలోని పార్టీ కార్యాలయంలో వార్డు అధ్యక్షుడిగా ఎన్నికైన వారికి ఆదివారం నియామక పత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో మమేకం అవుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో నాయకులు రోహిత్, రషీద్, అశోక్, షహనవాజ్, షాహిద్, ముదస్సిర్‌షా, తదితరులు పాల్గొన్నారు.